



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

సోమవారం 2 మార్చి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# నలుగురిలో ఎవరో?



## సింఘ్వీ రెన్యువల్.. రెండో బెర్తు నేడు ఫైనల్

రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థులు నేడు ఖరారయ్యే అవకాశం

రెండో సీటు రెడ్డి సామాజిక వర్గానికి లేదా బీసీలకు ఇవ్వడంపై పార్టీ కసరత్తు

వేం నరేందర్‌రెడ్డి, వంశీచందర్‌రెడ్డి, వీహెచ్, వినయ్‌కుమార్‌లలో ఒకరికి చాన్స్

సింఘ్వీ తమిళనాడుకు వెళ్లే అవకాశం ఉందనే చర్చ.. అప్పుడు రాష్ట్రం నుంచే ఇద్దరు!

**హైదరాబాద్**

త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు సోమవారం ఖరారయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రం నుంచి ఈసారి రాజ్యసభకు వెళ్లేందుకు ఇద్దరికి అవకాశముండగా, అందులో ఒక స్థానం సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి రెన్యువల్ కానుందని సమాచారం. రెండో బెర్తు కోసం తీవ్రమైన పోటీ ఉండగా, సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్‌రెడ్డిలో ఒకరిని ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అనేక సమీకరణల నేపథ్యంలో వేం లేదా వంశీలలో ఒకరికి ఈ సీటు దక్కుతుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. రెండు రాజ్యసభ సీట్లల్లో ఒకటి సింఘ్వీకి ఖరాయిందనే చర్చ ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచే జరుగుతోంది. ఆయన నామినేషన్‌కు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని తెలుస్తోంది. కాగా రెండో స్థానం ఎవరికి ఇవ్వాలన్న దానిపై సీఎంతో పాటు ఏఐసీసీ, పీసీసీ కసరత్తు చేశాయి. రెడ్డి సామాజిక వర్గానికి లేదంటే బీసీలకు ఇచ్చే కోణంలో పేర్లను పరిశీలించారు. మంత్రివర్గంలో స్థానం లేని లంబాడా సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే పీసీసీ నేతలతో చర్చ సందర్భంగా ఈసారి రాజ్యసభకు కేంద్ర మాజీమంత్రి పి.శివశంకర్ కుమారుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్. పి.వినయ్‌కుమార్ పేరును అధిష్టానం ప్రతిపాదించినట్టు తెలిసింది. తనకు అవకాశం ఇవ్వాలని అదే సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత వి.హన్మంతరావు కోరిన నేపథ్యంలో ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై పార్టీ నాయకత్వం మల్లగుల్లాలు పడింది. మరోవైపు ఈసారి ఓసీలకు అవకాశం ఇవ్వాలని, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒకరిని రాజ్యసభకు పంపాలనే చర్చ కూడా - మిగతా 2లో-----



## డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

- వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోదీ ధీమా
- "తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు
- కానీ ఎన్‌డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి
- డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు
- ఎన్‌డీఏ ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.



## గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!

- ఇజ్రాయెల్ – ఇరాన్ ఉద్రిక్తతలతో టెల్ అవీవ్‌లో భయానక పరిస్థితులు
- సైరన్ల మోత, పేలుళ్ల శబ్దాలతో బంకర్లలో తలదాచుకున్న జనం
- దాడుల ధాటికి దెబ్బతిన్న భవనాలు, రోడ్లపై చెల్లాచెదురుగా అద్దాలు

## లెబనాన్‌లోని భారతీయులకు అత్యవసర హెచ్చరిక



- ప్రయాణాలు మానుకోవాలని ఎంబసీ సూచన
- ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు
- లెబనాన్‌లోని భారతీయులకు ఎంబసీ కీలక సూచనలు

## డీసీసీల అధ్యక్షులకు నేడు రాహుల్ క్లాస్



- సంస్థాగత నిర్మాణం, పార్టీ ఆలోచనల గురించి దిశానిర్దేశం
- మాటామంతితో పాటు ఫొటో సెషన్లలో పాల్గొననున్న కాంగ్రెస్ అగ్రనేత
- నేడు అనంతగిరిలో తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు
- హాజరుకానున్న రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్/వికారాబాద్**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం రాష్ట్రానికి రానున్నారు. గత పది రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరు కానున్నారు. శిక్షణ తీసుకున్న డీసీసీ అధ్యక్షులకు పార్టీ సంస్థాగత నిర్మాణం, వారి విధులు, పార్టీ ఆలోచనల గురించి దిశానిర్దేశం చేయనున్నారు. అక్కడే రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యులను కలవనున్న రాహుల్ వారితో ఫొటో సెషన్‌లో పాల్గొననున్నారు. కాగా డీసీసీ అధ్యక్షుల కుటుంబ - మిగతా 2లో

## అర్హులైన పేదలకు ప్రభుత్వం అండ

భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులకు స్థలం, ఇందిరమ్మ ఇల్లు

ఈనెల 15 లోగా నిర్మాణానికి ముగ్గులు పోయిస్తాం: మంత్రి పొంగులేటి




**ఖమ్మం**

'ఖమ్మంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. వీరికి ఇంటి స్థలంతోపాటు రూ.5 లక్షలు మంజూరు చేసి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం. ఈ నెల 15 లోగా ఇళ్ల నిర్మాణానికి నాతోపాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా వచ్చి ముగ్గులు పోయిస్తాం. ఇళ్ల స్థలం ఇచ్చేందుకు అనువైన ప్రాంతాన్ని ప్రభుత్వ యంత్రాంగం పరిశీలిస్తోంది'. అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఆయనకు వెలుగుమట్ల బాధితులు తమ గోడు వినిపించారు. కొందరు ముఠాగా ఏర్పడి రూ.లక్షలు వసూలు చేసి తమను మోసం చేశారని వివరించారు. - మిగతా 2లో



## ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం

తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్**

ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ఆయా దేశాల పరిధిలో ఉన్న తెలుగు ప్రజలు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలు పాటించాలి. అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే వారిని సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకుంటుంది. ఇరాన్, - మిగతా 2లో

## మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం


- అక్రమ చొరబాటుదారులకు అండగా మమతా బెనర్జీ
- ఆమె అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం నుంచి బంగాల్‌కు విముక్తి కల్పించడమే మా లక్ష్యం
- బీజేపీ చీఫ్ నతిన్ నబీన్ కీలక వ్యాఖ్యలు



# ఎన్‌డీడీబీ చేతికి మదర్ డెయిరీ

యాదాద్రి

మూసివేత తప్పని దశకు చేరుకున్న మదర్ డెయిరీ (నార్ముల్)ని ఆదుకునేందుకు జాతీయ పాడి అభివృద్ధి బోర్డు (ఎన్‌డీడీబీ) రంగంలోకి దిగనుంది. ఈ డెయిరీ ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడమే కాకుండా, కొంత కాలం నిర్వహణ బాధ్యతలు తీసుకునేందుకు కూడా బోర్డు సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ మేరకు ఆదివారం అహ్మదాబాద్ వేదికగా ఎన్‌డీడీబీ, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం మధ్య చర్చలు సఫలమయ్యాయి. ఎన్‌డీడీబీ చైర్మన్ డాక్టర్ మీనేశ్ షా, బోర్డు ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ జి. మధుసూదన్‌రెడ్డిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్ డెయిరీ సంస్థ ఆర్థిక పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. అలాగే డెయిరీని గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. నిర్వహణ బాధ్యతలు ఎన్‌డీడీబీ తీసుకోవాలని మదర్ డెయిరీ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రతినిధి బృందం బోర్డుకు అందజేసింది. **రూ.75 కోట్ల నిధులు అనివార్యం..:** ప్రస్తుత పరిస్థితుల్లో డెయిరీని గట్టెక్కించాలంటే రూ.75 కోట్ల వరకు అనివార్యంగా నిధులు కావాలని, అలాగే సంస్థ నిర్వహణకు మరికొంత అవసరం అవుతాయని, ఈ పరిస్థితుల్లో ఎన్‌డీడీబీ సహకారం కావాలని, లేదంటే డెయిరీ మూసివేత ఒక్కటే మార్గమవుతుందని తెలంగాణ ప్రతినిధులు వివరించారు. డెయిరీలో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి వేతనాలు, పాల సేకరణ, బ్యాంకుల్లో



తక్షణమే చెల్లించాల్సిన రుణాలు, కార్యకలాపాల పునరుద్ధరణ, పాలనా పరంగా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై కూలంకషంగా చర్చించిన అనంతరం కొన్ని షరతుల మీద మదర్ డెయిరీ నిర్వహణ బాధ్యతలు తీసుకునేందుకు ఎన్‌డీడీబీ అంగీకరించినట్టు తెలిసింది. ఈ షరతులకు తెలంగాణ ప్రభుత్వం అంగీకరిస్తే జాతీయ స్థాయిలోని మరో డెయిరీతో కలిసి సంయుక్తంగా కొంతకాలంపాటు డెయిరీని నిర్వహిస్తామని ఎన్‌డీడీబీ స్పష్టం చేసింది. ఇందుకు అంగీకరించిన తెలంగాణ ప్రతినిధులు చర్చల పురోగతికి కూడా తమ సమ్మతిని తెలియజేశారు. దీంతో 10--15 రోజుల్లో మదర్ డెయిరీ, తెలంగాణ ప్రభుత్వం, ఎన్‌డీడీబీల మధ్య ఒప్పందం కుదిరే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఈ ఒప్పందం మేరకు ఎన్‌డీడీబీ రంగంలోకి దిగి ఆర్థిక కష్టాలు, అస్తవ్యస్త నిర్వహణతో కుదేలవుతున్న మదర్ డెయిరీకి మళ్లీ జీవం పోసే ప్రయత్నాలను ప్రారంభించనుంది.

# ముప్పిడి సాంబయ్య లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం

మావోయిస్టు పార్టీ ఒడిశా రాష్ట్ర కమిటీకి చెందిన ముప్పిడి సాంబయ్య అలియాస్ వికాస్ శనివారం రాత్రి లొంగిపోయారు. ఆయనతోపాటు మరో 14 మంది మావోయిస్టులు కూడా సాయుధ పోరుబాట వీడారు. ఒడిశా--ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు ఏర్పాటు చేసిన బొలాంగిర్--బార్‌ఘడ్--మహాసముంద్ జిల్లాలతో కూడిన డివిజన్ కమిటీ లొంగిపోతామంటూ ఫిబ్రవరి 23న ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్‌శర్మకు లేఖ రాసింది. తమ భద్రతకు హామీ ఇస్తే మార్చి 2 లేదా 3వ తేదీలోగా లొంగిపోతామని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ సర్కార్ నుంచి లొంగుబాటుకు గ్రీన్‌సిగ్నల్ రావడంతో ఫిబ్రవరి 28నే వికాస్ తన దళంతో కలిసి లొంగిపోయారు. ఇందులో సాంబయ్య ఒక్కరే తెలంగాణకు చెందినవారు కాగా మిగిలిన 14 మంది ఛత్తీస్‌గఢ్ వారు.

**సంకోచించకుండా లొంగిపోండి..**

లొంగుబాటు ప్రక్రియను సజావుగా జరిపించేందుకు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మీడియా ప్రతినిధులు రంగంలోకి దిగా రు. వీరి ద్వారా శనివారం సాయంత్రం మహాసముంద్ జిల్లాలో అటవీ గ్రామమైన హర్‌తొండాకు 4 కి.మీ. దూరంలో ఒక వాగు ఒడ్డున ఉన్న పొలానికి మావోయిస్టులు చేరుకున్నారు. అక్కడి నుంచి మీడియా ప్రతినిధి ఫోన్ ద్వారా ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం విజయ్‌శర్మతో వికాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎలాంటి సంకోచం లేకుండా లొంగిపోవచ్చని విజయ్‌శర్మ తెలిపారు. ఆదివారం మహసముంద్ జిల్లాలో తన పర్యటన ఉందని, ఆ సమయానికి అక్కడకు చేరుకోవాలని సూచించారు. ఈ మేరకు ప్రయాణ ఏర్పాట్లకు సంబంధించి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన వెల్లడించారు. మీ బృందంలో ఎంత మంది ఉన్నారు. ఎన్ని ఏకే 47లు తెచ్చారని విజయ్‌శర్మ ప్రశ్నించగా మొత్తం 15 మంది వచ్చామని, మూడు ఏకే 47లు



తెచ్చామని సాంబయ్య బదులిచ్చారు.

**ఖాళీ దిశగా ఒడిశా**

మావోయిస్టు పార్టీకి దండకారణ్యం తర్వాత అతిపెద్ద బేస్‌గా ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే గతేడాది జనవరిలో ఒడిశా సరిహద్దులో గరియాబంద్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతితోపాటు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఆ తర్వాత జూన్‌లో జరిగిన మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో ఆంధ్రా--ఒడిశా బోర్డర్ జోన్‌కు నాయకత్వం వహిస్తున్న గాజర్ల గణేశ్ అలియాస్ ఉదయ్‌తో పాటు చైతే మృతి చెందారు. నవంబర్ 18న జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్‌లోనూ ఈ కమిటీ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. తర్వాత డిసెంబర్ 25న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒడిశా బాధ్యతలు చూస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు పాక హన్మంతు మరణించాడు. ఇలా వరుసగా ఒడిశాలో ఆ పార్టీ నష్టపోతుండగా తాజాగా బీబీఎం కమిటీ సైతం కనుమరుగైంది. చివరగా ఒడిశా కమిటీలో కలహంది--కందమాల్--బౌద్--నయాగడ్ డివిజన్ కమిటీనే యాక్టివ్‌గా ఉంది. 12 మంది సభ్యులున్న ఈ కమిటీ కూడా జనవరి చివరి వారంలో లొంగిపోయే ప్రయత్నం చేసింది. ఈ కమిటీలో లొంగుబాటు ప్రయత్నాలు చేసిన అన్వేశ్ అనే మావోయిస్టును తోటి నక్సలైట్ సుక్రు చంపేసిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ కమిటీలోనూ తొమ్మిది మంది మావోలే మిగిలి ఉన్నారు.

# అక్కడ క్షిపణుల మోత... ఇక్కడ గుండెల్లో దడ

హైదరాబాద్

పశ్చిమాసియాలో భీకర యుద్ధం జరుగుతుండటంతో తెలంగాణలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇరాన్‌కు, ఇజ్రాయెల్–అమెరికా కూటమికి మధ్య పోరు కొనసాగుతుండటంతో గల్ఫ్ దేశాలనూ యుద్ధభయం వెంటాడుతోంది. ఈ క్రమంలో అక్కడ చిక్కుకున్న తెలుగు ప్రజల కోసం వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్, కోమ్ నగరాల్లో పలువురు భారతీయ విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ, టోలిచౌకి, మెహిదీపట్నం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు షాహిద్ బహెస్తి యూనివర్సిటీలో చదువుతున్నారు. మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు దుబాయ్, కువైట్, సౌదీ అరేబియా, ఖతార్ తదితర గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ క్షిపణులను ప్రయోగిస్తుండటంతో ఆ దేశాల్లోని భారతీయులూ భయాందోళనలకు గురవుతున్నారు. ఈ దేశాల్లో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారు పెద్దసంఖ్యలో పనిచేస్తున్నారు. ఇరాన్ క్షిపణులు పడే సమయంలో తాము బంకర్లలోకి వెళ్తున్నట్లు ఇజ్రాయెల్‌లోని పలువురు తెలుగువారు సామాజిక మాధ్యమాల్లో వీడియోలను పెడుతున్నారు. దుబాయ్‌లో క్షిపణుల దాడిపై సినీనటుడు మంచు విష్ణు సైతం తన ఎక్స్




ఖాతాలో పేర్కొన్నారు.

**శంషాబాద్ విమానాశ్రయంలో తగ్గిన రద్దీ**

యుద్ధం కారణంగా.. ఆదివారం కువైట్, అబుధాబి, మస్కట్, షార్జా, బహ్రెయిన్, రియాద్, దమ్మామ్, జెడ్డా, మదీనా, దోహా, దుబాయ్ నగరాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమానాలు అక్కడే ఆగిపోయాయి. ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 27 అంతర్జాతీయ సర్వీసులు నిలిచిపోయాయి. విమాన సర్వీసులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ బాగా తగ్గింది. తాను దుబాయ్‌లోనే చిక్కుకుపోయినట్లు ప్రముఖ క్రీడాకారిణి పీవీసింధు సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు.

**ఖమేనీ హత్యకు నిరసనగా పాతబస్తీలో ర్యాలీ**

ఖమేనీ హత్యను నిరసిస్తూ పాతబస్తీలోని షియా ముస్లిం సంఘాలు ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టాయి. పురానీ హవేలీ నుంచి దారుల్‌షిఫా గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. నిరసనలో ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలీ, ఎమ్మెల్సీ రియాజుల్లా అసన్ అఫంజీ పాల్గొన్నారు. మరోవైపు నగర పోలీసులు సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టి అసత్య ప్రచారాలు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు.హైదరాబాద్‌లోని విదేశీ కార్యాలయాల వద్ద భద్రతను పెంచారు. బంజారాహిల్స్ రోడ్ నంబరు–7లోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం, రోడ్ నంబరు–2లోని బ్రిటిష్ కార్యాలయం, రోడ్ నంబరు–12లోని యూఏఈ కార్యాలయాల వద్ద భద్రతపై ఉన్నతాధికారులు సమీక్షించారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అమెరికా కాన్సులేట్ వద్ద బందోబస్తును మరింత పెంచారు.

## నలుగురిలో ఎవరో?

-మొదటిపేజీ తరువాయి

జరిగింది. ఈ క్రమంలోనే వంశీచందర్‌రెడ్డి పేరును అధిష్టానం తెరపైకి తెచ్చినట్టు తెలిసింది. అయితే వంశీ.. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేని సీనియర్లను ఈసారి రాజ్యసభకు పంపాలని కోరినట్టు తెలిసింది. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం మరికొంత కాలం ఆయన సేవలు అవసరమనే కోణంలో కూడా చర్చ జరిగినట్టు సమాచారం. మరోవైపు రెడ్డి సామాజిక వర్గానికి అవకాశమిచ్చే పక్షంలో వేం నరేందర్‌రెడ్డిని ఎంపిక చేయాలని రేవంత్‌రెడ్డి కోరుతున్నారు. వాస్తవానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును సీఎం ప్రతిపాదించారు. కానీ సుదర్శన్‌రెడ్డి విముఖత వ్యక్తం చేయడంతో నరేందర్‌రెడ్డిని ప్రతిపాదించినట్టు సమాచారం. కాగా ఈ నలుగురిలో ఒకరిని ఎంపిక చేస్తారా? అనూహ్యంగా ఇంకెవరికైనా అవకాశమిస్తారా? అనేది సోమవారం తేలుతుందని అంటున్నారు.

**డిప్యూటీ సీఎం వద్ద బ్రేక్‌ఫాస్ట్ భేటీ**

రాజ్యసభ రెండో బెర్తు ఎవరికి ఇవ్వాలన్న దానిపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో బ్రేక్ ఫాస్ట్ సమావేశం జరిగింది. ఆదివారం ఉదయం ప్రజాభవన్‌లో జరిగిన ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీకి మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్, కొండా సురేఖ, అజహరుద్దీన్‌తో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా హాజరయ్యారు.

**అలాగైతే రెండు సీట్లూ రాష్ట్ర నేతలకే..!**

రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక విషయంలో కొత్త మలుపు చోటు చేసుకుందనే చర్చ కూడా కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి ఎంపిక చేసే అంశం కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే రెండు స్థానాలూ రాష్ట్రానికి చెందిన నాయకులకే దక్కే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి. తమిళనాడులో డీఎంకే మద్దతుతో ఒక రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రతిపాదించిన పేరుపై ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ సుముఖంగా లేరని, సింఘ్వీ విషయంలో సానుకూలంగా స్పందించారని అంటున్నారు. సింఘ్వీ తమిళనాడుకు వెళితే సమీకరణలు ఆసక్తికరంగా మారతాయని గాంధీభవన్ వర్గాలంటున్నాయి.

## డీసీసీల అధ్యక్షులకు నేడు రాహుల్ క్లాస్

-మొదటిపేజీ తరువాయి

సభ్యులను కూడా ఈ శిబిరానికి ఆహ్వానించారు. వారితో కూడా మాట్లాడనున్న రాహుల్ ఫొటోలు సైతం దిగనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు పీఏసీ సభ్యులు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సంగతన్ సృజన్ అభియాన్ జాతీయ ఇన్‌చార్జి చల్లా వంశీచందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు సంపత్‌కుమార్, విశ్వనాథన్, సచిన్ సావంత్, టీపీసీసీ శిక్షణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఏపీ నుంచి 41 మంది, తెలంగాణ నుంచి 36 మొత్తంగా 77 మంది డీసీసీ అధ్యక్షులు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ప్రభుత్వం అండ

-మొదటిపేజీ తరువాయి

బాధితులతో మాట్లాడిన తర్వాత మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్టు తమకు సమాచారం వచ్చిందని, వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ భూముల్లో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవారు కూడా ఉన్నట్టు అధికారుల సర్వేలో తేలిందన్నారు. వీరు కాకుండా అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, వారి సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, విద్యుత్, తాగునీటి సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల కూడా నిర్మిస్తామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో ఇదంతా 15 రోజుల్లోగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు చెప్పామన్నారు. కొంత మంది యూట్యూబర్‌లు, పనిగట్టుకొని కొన్ని పేపర్లు ఇదేదో తాము కావాలని చేస్తున్నామని, ఈ భూములతో డబ్బులు పోగేసుకుని ఎక్కడో ఎన్నికలకు వాడతామని దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. మంత్రి వెంట ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్‌దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మట్టా దయానంద్ ఉన్నారు.

**నగలు తాకట్టు పెట్టి డబ్బులిచ్చాం.. ఇప్పుడు రోడ్డున పడ్డాం**

బాధితురాలు రజియా తన కష్టాలను మంత్రి పొంగులేటికి చెప్పుకుంది. వివరాలు ఆమె మాటల్లోనే.. మాది చింతకాని మండలం రేపల్లెవాడ. భూదాన భూముల్లో గుడిసెలు వేసుకొని ఎనిమిదేళ్లుగా ఉంటున్నాను. నా భర్త డ్రైవర్, నేను స్కూల్‌లో ఊడ్చే పనికి వెళతాను. మాకు ఉండటానికి గూడు లేక, నా అమ్మమ్మ నగలను బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.3.60 లక్షలు భూదాన్ భూముల్లో ఉన్న కృష్ణ, రామచంద్రయ్యకు ఇచ్చాను. కరెంట్ లేకపోయినా సెల్ ఫోన్ లైట్లు, దీపాల వెలుగులో బతికాం. వారు చెప్పిన మాటలు విని డబ్బులు ఇచ్చాం. ఇప్పుడు ఇళ్లు కూల్చివేశారు. ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలి.

## ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం

-మొదటిపేజీ తరువాయి

గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోంది. వారి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకుని కావాల్సిన చర్యలు తీసుకోవాలి. భారత ఎంబసీ, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలి. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం" అని సీఎం తెలిపారు.

**FORM IV**
**(Rule 8)**

**UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER AKSHARA REKHA**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 2. RNI No. | : | TELTEL/2012/44706 |
| 3. Periodicity of its publication | : | DAILY |
| 4. Printer's Name | : | V. SAI KRISHNA REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 5. Publisher's Name | : | V. SAI KRISHNA REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 6. Editor's Name | : | V. SAI KRISHNA REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 7. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | : | SAI KRISHNA PRINTERS D.No.7-7-86/1, NEAR COLLECTOR CHOWK, ADILABAD, TELANGANA |

I, V. SAI KRISHNA REDDY, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
**V. SAI KRISHNA REDDY**
**Publisher**

Date: 28.02.2026

# డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. తిరిగి అధికారంలోకి వస్తామని చెబుతున్న డీఎంకేకు అది పీడకలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలక టర్నింగ్ పాయింట్?గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మదురైలో నిర్వహించిన ఎన్‌డీఏ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. "తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. కానీ ఎన్?డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడుకు టర్నింగ్ పాయింట్. డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు. ఎన్?డీఏ ప్రభుత్వంతోనే మార్పు సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్?డీఏ ప్రభుత్వమే. 25ఏళ్ల తర్వాత 2021లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ వారు సరైన సుపరిపాలనను అందించలేదు. మొత్తం రాష్ట్రాన్ని లూటీ చేశారు. వారసత్వ రాజకీయాల గురించి ఆలోచిస్తూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. మదురైను ప్రేమించిన ఎంజీఆర్?తో ఇక్కడి ప్రజలు అండగా నిలిచారు. అందుకే డీఎంకేకు మదురై అంటే ఇష్టం లేదు. ఇంకా మదురైకు మాఫియా తరహా రాజకీయాలను తీసుకువచ్చారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ సరిగ్గా లేదు. జాతీయ శుభ్రత ర్యాకింగ్స్?లో అట్టడుగు స్థానానికి తీసుకెళ్లింది. అవినీతి వల్ల మేయర్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. డీఎంకే పేదల కోసం పనిచేయదు ఇతరులను కూడా చేయనియ్యదు. తమిళనాడులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దాదాపు ఆరు లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. ఆ కుటుంబాలకు సొంత ఇల్లు వచ్చి గౌరవంతో ఉంటున్నారు. ఇదే సమయంలో మరో మూడు లక్షల ఇళ్లు ఇప్పటికీ పెండింగ్?లోనే ఉన్నాయి. డీఎంకే ప్రభుత్వం సర్వేలు చేయకుండా కాలయాపన చేయడమే కారణం. డీఎంకే చిల్లర రాజకీయాల వల్ల పేద కుటుంబాలు ఎందుకు ఇబ్బందులు పడాలి."



"తమిళనాడులోని మహిళలు కష్టాల్లో చిక్కుకుపోయారు. రాష్ట్రంలో రోజురోజుకూ క్రైమ్? పెరిగిపోతుంది. ఆల్కహాల్, డ్రగ్? మాఫియాతో తమ కుటుంబాలు నాశనం అవ్వడాన్ని వారుక ల్లారా చూస్తున్నారు. అమ్మ జయలలిత పాలనలో ఎంత మెరుగ్గా జీవించామో అని వారు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. అయితే, ప్రతీ ఒక్క తమిళ తల్లి, సోదరి, కూతురుకి ఒక మాట ఇస్తున్నాను. ఎన్?డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్?పై దృష్టి పెడతాం. డ్రగ్? మాఫియా, క్రిమినల్స్?ను జైలులో వేస్తాం. మహిళల అభివృద్ధికి, సాధికారతకు ఎన్?డీఏ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది." అని మోదీ అన్నారు.

"రామేశ్వరానికి ఉన్న పాత పంబాన్? బ్రిడ్జ్?కు దాదాపు వందేళ్లు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత దానిని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ డీఎంకే, కాంగ్రెస్? కూటమి 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసింది? రైళ్లు చాలా నిధానంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంకా ప్రభుత్వ ఫైళ్లు కూడా దానికంటే మెల్లగా కదిలేవి. కానీ మా ప్రభుత్వం ఆధునిక పాంబన్? బ్రిడ్జ్?కు అనుమతులు ఇచ్చాం. గతేడాది దానిని ప్రారంభించే అదృష్టం నాకు దక్కింది. మా పనితీరులో వేగాన్ని ప్రదర్శించాం. అందుకే ఇప్పుడు రైళ్లు కూడా వేగంగా పరిగెడుతున్నాయి. 2009 నుంచి 2014 మధ్య డీఎంకే, కాంగ్రెస్? పాలనలో తమిళనాడుకు రూ. 880 కోట్లు కేటాయించారు. ఒక్క 2026-27 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 7,600 కోట్లు కేటాయించాం. ఇది దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ." అని ప్రధాని మోదీ అన్నారు.

# మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం

అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్?ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్‌లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు.



**దేశ భద్రతకు ముప్పు!**

ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబిలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్?ఐఆర్? పూర్తి చేసిన తర్వాత బంగాల్ ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

"వాస్తవానికి ఓటర్ జాబితా నుంచి తొలగించబడిన వారంతా చొరబాటుదారులే. వారు అసలైన పౌరులకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలను, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా అనుభవిస్తున్నారు. పైగా వాళ్లు దేశభద్రతకు ముప్పుగా పరిణమించారు. మమతా బెనర్జీ అక్రమ చొరబాటుదారుల కోసం నకిలీ పత్రాలు సృష్టించి రక్షణ కల్పించారు. కానీ ఇప్పుడు మనం (బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి) కేవలం చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమి వేయడమే కాకుండా, బంగాల్?లోని అభివృద్ధిని పరుగులు పెట్టించే ఒక నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని స్థాపించాల్సిన అవసరం ఉంది."

**మమతా ఓటు బ్యాంక్ రాజకీయం**

'మమతా బెనర్జీ ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులను కాపాడుకోవడం కోసం కోర్టులకు పరుగులు తీశారు. ఎందుకంటే వారే ఆమె పార్టీకి ఓటు బ్యాంక్?. కానీ రాష్ట్రంలో మహిళలు అవమానాలకు గురవుతుంటే మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు' అని నితిన్ ఆరోపించారు. చొరబాటుదారు లను ఉద్దేశించి మాట్లాడుతూ, 'బంగాల్? నుంచి మిమ్మల్ని తరిమేసే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.

**ఏకంగా 63.66 లక్షల ఓటర్ల తొలగింపు**

బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ శనివారం అధికారిక గణాంకాలు విడుదల చేసింది. గతేడాది నవంబర్?లో ప్రారంభించిన ఎస్ఐఆర్ ద్వారా 63.66 లక్షల ఓటర్ల పేర్లను (మొత్తం ఓటర్లలో 8.3 శాతం) తొలగించామని స్పష్టం చేసింది. దీనితో రాష్ట్ర ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు చేరింది. 2002 తరువాత జరిగి ఈ భారీ ప్రక్షాళనలో మరో 60.06 లక్షల మంది ఓటర్లను అండర్ అడ్జుడికేషన్ విభాగంలో ఉంచారు. వీరి అర్హతపై మరికొన్ని వారాల్లో న్యాయ విచారణ జరగనుంది. ఇది నియోజకవర్గాల స్థాయి సమీకరణాలను మరింత మార్చే అవకాశం ఉంది. 2025 డిసెంబర్? 16న ప్రచురించిన ముసాయిదా జాబితాలో మరణం, వలసలు, నకిలీ నమోదులు, ఆచూకీ లేని కారణాలతో 58 లక్షల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారు. కాగా తాజా విచారణ, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫారమ్-7 ద్వారా మరో 5.46 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేశారు. అంటే మొత్తంగా 63.66 లక్షల పేర్లను అధికారికంగా తొలగించారు.

# ఖమేనీ మృతితో జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్తత



శ్రీనగర్: ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మృతితో జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఖమేనీ ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వెలువడటంతో ఆదివారం కశ్మీర్ లోయతో పాటు జమ్మూలోని పలు ప్రాంతాల్లో నిరసనలు మిన్నంటాయి. షియా సామాజిక వర్గం అధికంగా ఉన్న ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి, తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ, ప్రజలందరూ సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అయతొల్లా అలీ ఖమేనీ మృతి దరిమిలా శ్రీనగర్ సహా కశ్మీర్‌లోని మెజారిటీ ప్రాంతాలు, జమ్ము శివారులోని భటిండి, రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్ తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా నిరసన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో శాంతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ముఖ్యమంత్రి.. ఇరాన్‌లో ఉన్న జమ్ముకశ్మీర్ విద్యార్థులు, ఇతరుల భద్రత విషయంలో తమ ప్రభుత్వం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతోందని భరోసా అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై బలప్రయోగం చేయవద్దని, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం నిగ్రహంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా 'ఎక్స్' వేదికగా కోరారు. మరోవైపు ఈ ఆకస్మిక నిరసనల నేపథ్యంలో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిశితంగా గమనించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఇరాన్ ప్రతీకార దాడులతో భయం గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!

ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో ఇజ్రాయెల్ వాణిజ్య రాజధాని టెల్ అవీవ్‌లో భయానక వాతావరణం నెలకొంది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న దాడులు నివాస ప్రాంతాలను తాకడంతో సామాన్య పౌరులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. నిన్న రాత్రి అకస్మాత్తుగా మోగిన వైమానిక దాడుల సైరన్లు, పేలుళ్ల శబ్దాలతో జనం బెంబేలెత్తిపోయారు. ప్రాణభయంతో ఇళ్లలోని సేఫ్ రూమ్‌లు, అండర్ గ్రౌండ్ బంకర్ల వైపు పరుగులు తీశారు. ఆ భయానక రాత్రి గురించి ఓ స్థానికుడు వివరిస్తూ.. "సైరన్ల శబ్దాలు వినగానే వెంటనే బంకర్లలోకి వెళ్లేంత సమయం మాకు దొరికింది. భారీ శబ్దాలు, పేలుళ్లు వినిపించడంతో మేం షెల్టర్‌లోనే ఉండిపోయాం. పగలు, రాత్రి మొత్తం అక్కడే గడిపాం" అని తెలిపారు. మరోవైపు అపార్ట్‌మెంట్‌లోని సేఫ్ రూమ్‌లో తలదాచుకున్న మరో వ్యక్తి మాట్లాడుతూ.. "భారీ శబ్దాలు వినిపించాయి. ఇప్పుడు బయటకు వచ్చి చూస్తే అంతా ధ్వంసమై కనిపించింది. అద్దాలు పగిలిపోయి, శిథిలాలు రోడ్లపై పడ్డాయి. అయితే ముఖ్యమైన విషయం ఏంటంటే.. అందరూ క్షేమంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. మరికొందరు తృటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. "నిన్న రాత్రి మేం ఇక్కడ లేము, వేరే చోట నిద్రపోయాం. ఉదయం వచ్చి చూసేసరికి మా ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది" అని ఓ బాధితుడు తన నివాసం శిథిలాల వద్ద నిలబడి ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల కారణంగా నగరంలోని పలు భవనాలు దెబ్బతిన్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోగా, ఎమర్జెన్సీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం భారీగా జరిగినా, తమ ప్రాంతంలో ప్రాణనష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. భయం, ఆందోళన మధ్య బతుకుతున్న సామాన్యులు ఈ యుద్ధం త్వరగా ముగిసి శాంతి నెలకొనాలని కోరుకుంటున్నారు.

## లెబనాన్‌లోని భారతీయులకు అత్యవసర హెచ్చరిక



ఇరాన్ పై ఇజ్రాయెల్-అమెరికా దాడులతో మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో, లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులను అప్రమత్తం చేసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, భారతీయులు అనవసర ప్రయాణాలను మానుకోవాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ స్థానిక యంత్రాంగం జారీ చేసే భద్రతా సూచనలను కచ్చితంగా పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో సూచించింది. లెబనాన్‌లోని భారతీయులు ఎవరైనా అత్యవసర సహాయం కోసం ఎంబసీని సంప్రదించవచ్చని తెలిపింది. ఇందుకోసం 96176860128 మొబైల్ నంబర్ లేదా ఎశీఅం.ఎవఱతీబ్ఏఎమ్మ.ప్రశీజ.అఅ మెయిల్ ఐడీని అందుబాటులో ఉంచింది. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఈ నంబర్లను సంప్రదించాలని కోరింది. మరోవైపు... ఇరాన్, గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచకుండా సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని భారత విదేశాంగ శాఖ కోరింది. పౌరుల భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కేవలం లెబనాన్ మాత్రమే కాకుండా.. ఇరాన్, ఖతార్, యూఏఈ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు కూడా అక్కడి భారతీయులకు హెచ్చరికలు జారీ చేశాయి. ఇరాన్‌లోని భారతీయులు సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని, అనవసరంగా బయట తిరగవద్దని టెహ్రాన్‌లోని ఎంబసీ సూచించింది. ఖతార్, యూఏఈలలో కూడా భారతీయులు స్థానిక అధికారుల హెచ్చరికలు గమనిస్తూ, సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని ఆయా ఎంబసీలు స్పష్టం చేశాయి. ఆయా ప్రాంతాల్లోని మిషన్లు భారతీయులతో నిరంతరం టచ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## పాక్ డ్రోన్ కలకలం.. భారత సైన్యం కాల్పులు



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్తాన్ మరోమారు తన కవ్వింపు చర్యలను ప్రదర్శించింది. ఆదివారం పూంచ్ జిల్లాలోని దిగ్వార్ సెక్టార్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఒక అనుమానాస్పద డ్రోన్ భారత గగనతలంలోకి చొరబడటంతో అప్రమత్తమైన భారత భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయి. సరిహద్దుల్లోని ఫార్వర్డ్ పోస్ట్‌ల వద్ద పహారా కాస్తున్న సైనికులు ఆకాశంలో డ్రోన్ అసాధారణ కదలికలను గుర్తించారు. అది పాక్ భూభాగం నుంచి వస్తున్న డ్రోన్‌గా నిర్ధారించుకున్న వెంటనే సైన్యం దాన్ని కూల్చివేసేందుకు పన్నెండు రౌండ్లకు పైగా కాల్పులు జరిపింది. భారత బలగాల కాల్పుల ధాటికి తాళలేక ఆ డ్రోన్ వెంటనే తిరిగి పాక్ ఆక్రమిత కశ్మీర్ (గ్రాశీఖ) వైపు వెళ్లిపోయింది. ఈ ఘటనలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. గత మూడు రోజుల వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఫిబ్రవరి 27న కూడా పూంచ్ సెక్టార్‌లోనే సరిహద్దు రేఖ వెంబడి ఒక డ్రోన్ కనిపించగా, అప్పుడు కూడా భారత సైన్యం కాల్పులు జరిపి దాన్ని తరిమికొట్టింది. వరుసగా డ్రోన్లు చొరబడుతుండటంతో సరిహద్దు భద్రతా దళాలు అత్యున్నత స్థాయి అప్రమత్తతను ప్రకటించాయి. ఈ డ్రోన్ చొరబాటు వెనుక భారత భూభాగంలోకి ఆయుధాలు, పేలుడు పదార్థాలు లేదా మాదకద్రవ్యాలను చేరవేసే కుట్ర ఉండవచ్చని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. కాగా తాజా ఘటనలో డ్రోన్ ద్వారా ఏవైనా అనుమానాస్పద వస్తువులను జారవిడిచారా అనే కోణంలో అణువణువూ గాలిస్తున్నారు. అంతర్జాతీయంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, సరిహద్దుల వెంబడి భారత్ తన నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేసింది.

## నాగ్‌పుర్‌లో భారీ పేలుడు.. 15 మంది మృతి



**నాగ్‌పుర్:** మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో భారీ పేలుడు సంభవించింది. కటోల్‌లోని పేలుడు పదార్థాల తయారీ పరిశ్రమ ఎస్‌బీఎల్ కంపెనీలో ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో 15 మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నాగ్‌పూర్‌లోని ఆరెంజ్ సిటీ ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి సహాయక చర్యలు జరుగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాముందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిశ్రమలో డిటోనేటర్లతో పాటు భూకంప పేలుడు పదార్థాలు తయారు చేస్తారని స్థానికులు తెలిపారు. పేలుడు సంభవించిన సమయంలో, 30 మందికి పైగా పరిశ్రమలో పని చేస్తున్నారని తెలిపారు. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే జిల్లా అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ బృందాలు మంటలను అదుపు చేస్తున్నాయి.

# చర్లలో రూ.10.70 కోట్లతో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**చర్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్షర రేఖ న్యూస్ మార్చి 1:** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి ౹ాశీఅస్త్రబశ్రీవ౯ఱ ౹ాతీఱఅఱఋఝుయఝ =వ౧౧ఎ అన్నారు. ఆదివారం జష్ట్రవతీశ్రీఝ మండల కేంద్రంలో రూ.10.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 30 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి మంత్రి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో (మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు), ౧వశ్రీశ్రీఝఎ ఎవఅఞ్ఝు ఞశీ (భద్రాచలం ఎమ్మెల్యే), జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులతో కలిసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు (౧+మీా×ఱజ) ద్వారా సుమారు రూ.10 కోట్ల 70 లక్షల వ్యయంతో ఈ ఆధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందిని మంత్రి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, చర్ల మండలంలోని





మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే మారుమూల గ్రామాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులు మరియు ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఓ రవిబాబు, స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ను సన్మానించిన రజక సంఘ సభ్యులు



జగిత్యాల, మార్చి 01, అక్షర రేఖ న్యూస్ సురేష్ మానేరు జగిత్యాల పట్టణంలో 29వ వార్డ్ తులసి నగర్ లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ తోపారపు సన్మానించిన రజక సంఘ సభ్యులు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన కౌన్సిలర్ తమ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. తోపారపు లావణ్య మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. రజక సంఘం అభివృద్ధికి కూడా అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ దకార్యక్రమంలో సంఘ పెద్దలు, యువ సభ్యులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ నాల్గవ తరగతి మహిళా ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడలులిమహిళా దినోత్సవ సందర్భంగా 4ష్త్ర క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

మహిళా ఉద్యోగులకు ఉద్యోగులకు ఆటల పోటీలు



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 1** తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల ఖమ్మం జిల్లా కమిటీ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా మహిళా ఉద్యోగులకు జేమ్స్ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను టెన్నికాయిట్ ఆడి ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరూ మంచిగా ఉద్యోగం చేసి భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్యోగులను ఈ సందర్భంగా కోరినారు అదే విధంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో అన్ని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో సధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు బుల్లెట్ శ్రీను, మోదుగు వేలాద్రి కారుమంచి శ్రీనివాసరావు రుక్మారావు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.బిక్కు సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు కోశాధికారి ఎం అజ్మీర్బేగ్ కాంపాటి వెంకటరమణ జిల్లా కోశాధికారి వి కనకారావు ఎస్ కే జానీ మియా జి రాంబాబు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ని సన్మానించడం జరిగింది

# వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం

ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంట తిరుమల్ జీ




**జగిత్యాల, మార్చి 1, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్ నిర్మాణం జరుగుతుందని, ఆ దిశగా ఆర్ఎస్ఎస్ గత వంద సంవత్సరాలుగా నిత్య శాఖ మాధ్యమంగా కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జగిత్యాల గీతా విద్యాలయం మైదానంలో జగిత్యాల నగర మహా సాంఘిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23 శాఖలకు చెందిన సుమారు 500 మంది స్వయం సేవకులు ఒకే చోటకు చేరి నిత్య శాఖ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన గంట తిరుమల్ జి మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా విదేశీయుల పాలనలో తమ అస్తిత్వాన్ని కోల్పోయిన ఈ జాతిని తిరిగి పునర్నిర్మించడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ తనకు తానుగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించదని, కేవలం నిత్య శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణ కార్యక్రమాలను మాత్రమే నిర్వహిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ద్వారా శిక్షణ పొందిన స్వయం సేవకులు వివిధ రంగాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తారని వివరించారు. ఆర్ఎస్ఎస్ కు ప్రతిరోజు ఒక గంట పాటు నిర్వహించే నిత్య శాఖ ప్రాణం వంటిదన్నారు. శాఖలు బలోపేతమైతేనే వివిధ క్షేత్రాలు బలంగా ఉంటాయన్నారు. ఈ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. శక్తివంతమైన భారతదేశం ద్వారానే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని ఆదిశగా ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల నగర సంఘచాలక్ జిడ్గే పురుషోత్తం, నగర రాజేంద్రప్రసాద్, మల్లేశం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో అంబరాన్నంటిన ఫేదర్స్ 2026 వీడ్కోలు సభ



**జగిత్యాల, మార్చ్ 01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో 10వ తరగతి విద్యార్థుల కోసం 9 వ తరగతి విద్యార్థులు ఫెతెర్స్ 2026పేరిట వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ విజయాలకు ఆశీర్వాదాలు అందిస్తూ ఈ కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తపాస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, మండల విద్యాధికారి చంద్రకళ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి శశి , ట్రాస్మా అధ్యక్షులు మరియు సూర్య స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు , గ్యాన్ స్కూల్ డైరెక్టర్ జె. హరి చరణ్ రావు , ప్రభుత్వ ఉపాధ్యాయులు సరోజన , పద్మ , ప్రశాంతి , పి. లక్ష్మి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ “జ్యోతి అంటేనే క్రమశిక్షణకు మారుపేరు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు విద్యతో పాటు విలువలు, నైతికత, నాయకత్వ లక్షణాలు అలవరుచుకుంటారు” అని ప్రశంసించారు. గత ఏడాది 10వ తరగతి పరీక్షలలో 589 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యంనీ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ల అధిక వినియోగం విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. మొబైల్ గేమ్స్, సోషల్ మీడియా వంటి వాటి వలన సమయం వృథా అవుతోందని, దాని బదులు పుస్తక పఠనం, స్వయం అధ్యయనం, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ పాఠశాల ప్రతి విద్యార్థిని తమ బిడ్డలా చూసుకుంటుంది. ఎంతో ఓపికతో, సౌమ్యంగా, ప్రేమతో విద్యను అందిస్తుంది అని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం



శ్రమిస్తున్నారని ప్రశంసించారు. అలాగే విద్యార్థులకు ప్రేరణగా మీరు చదువుకున్న ఈ పాఠశాలకు భవిష్యత్తులో మీరు స్వయంగా గెస్ట్గా వచ్చే స్థాయికి ఎదగాలి. మీ విజయమే మా గర్వకారణం కావాలి అని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులు మరియు పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత పెంచాలని కోరారు. మీ సంతకం ను ఇతరులు ఆటోగ్రాఫ్గా తీసుకునే స్థాయికి ఎదగాలి అని ప్రేరణాత్మకంగా అన్నారు. అదే విధంగా సుచిరిండియా ఫౌండేషన్ సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలలో చూపిన అత్యుత్తమ ప్రతిభకి ప్రదానం చేసిన ఛత్రాలయ పురస్కార్ అవార్డ్ నీ గౌరవ అతిథుల చేతుల మీదుగా జ్యోతి ఐఐటీ అకాడమీ డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, గీతాలు, ప్రసంగాలు ప్రేక్షకులను అలరించాయి. ముఖ్యంగా పాఠశాల విలువలు, గురువుల పట్ల గౌరవం, విద్య ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా ప్రదర్శించిన నాటకం ప్రత్యేకంగా ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు,జె.హరి చరణ్ రావు, మౌనిక రావు,అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్.లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో



**అక్షర రేఖ న్యూస్ మార్చి 02వ** సోమవారం కలెక్టరేట్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కరీంనగర్ జిల్లా స్థాయి టైక్వాండో పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్



**జగిత్యాల, మార్చి 01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా స్థాయి టైక్వాండో పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ టైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభకనబరచాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే వేదికగా ఈ పోటీలు నిలుస్తాయని తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.


## ఘనంగా ఆదిత్య హాస్పిటల్ ప్రారంభోత్సవం



ముఖ్య అతిథులుగా హజరైనా ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హస్తినాపురం డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ లో ఆదిత్య హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్,ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉన్నతమైన వైద్య సేవలు ఆధునిక టెక్నాలజీతో అందించడానికి వీలు కల్పిస్తున్న సంస్థ ఆదిత్య హాస్పిటల్ అని అన్నారు. హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ శ్రీలత, డాక్టర్ చంద్ర మాట్లాడుతూ... మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రధానంగా పిల్లలు,మహిళలకు 24/7 అత్యవసర సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. మహిళలు,పిల్లల సురక్షణలో అత్యధిక ప్రమాణాలు కట్టుబడి ఉంటాయని వైద్య ప్రమాణాలు మరింత బలోపతం చేయడానికి తోడ్పాటు అందిస్తామని ఆధునిక సౌకర్యాలతో అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో ప్రథమ శ్రేణిలో ఆదిత్య హాస్పిటల్ ఎల్లవేళల ముందుంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,హస్తినాపురం మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్, పద్మానాయక్,హస్తినాపురం డివిజన్ బిజేపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్,వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలిపై సర్పంచ్ మరియు పాలకవర్గం బెదిరింపులా?

జాతీయ ఎస్సీ కమిషన్ను ఆశ్రయించిన వార్డు సభ్యురాలు...




**పాల్వంచ : మార్చి 01. అక్షర రేఖ న్యూస్:** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై బెదిరింపులు, అవమానకర అసభ్యకరమైన మాటల ప్రవర్తన జరిగిందన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. తేదీ 23-02-2026 సాయంత్రం గ్రామ పరిధిలో జరిగిన ఘటనలో సర్పంచ్ నర్సింహా రెడ్డి మరియు తన అనుచరులు తనపై దురుసుగా, అసభ్యమైన పదజాలము బూతులు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రవర్తించారని ప్రత్యూష ఆరోపించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత గౌరవం దెబ్బతిందని, ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా విధులు నిర్వర్తించడంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆమె తెలిపారు. ఈ విషయమై కామారెడ్డి జిల్లా ఎస్పీ గారికి లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. తనను ఓర్వలేక ఇలా మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నారు. మరియు ప్రజా ప్రతినిధిగా తనకు రాజ్యాంగ పరిరక్షణలు ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ (చీజూజ) ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అధికారుల నుండి నివేదికలు కోరే అవకాశముందని సమాచారం. గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండటంపై స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు స్పందించి పారదర్శక విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..

**నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి:**
**తెలంగాణ రాష్ట్ర డీజిపి శివధర్ రెడ్డి**
**సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల**
**నివారణ, మాదకద్రవ్యాల మూలాలపై దృష్టి,**
**సరిహద్దు రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ**
**రవాణా పూర్తిస్థాయిలో కట్టడి**
**పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్**
**గృహ భవనాలను ప్రారంభించిన డిజిపి**





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 1** నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర డీజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందుగా సాయిధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మల్టీ జోన్ ఐజిపీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతంపలికారు. పోలీస్ హెడ్ క్వాటర్స్ లో నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అదేవిదంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి తో కలసి డిజిపి ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది, పోలీస్ పిల్లలను ఉత్తమ క్రీడాకారులను చేయడం లక్ష్యంగా నిర్మితమైతుందని అన్నారు. అదేవిదంగా నిత్యం విధినిర్వహణలో ఉండే తెలంగాణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను నిర్మించామని డిజిపి తెలిపారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా పై చేపడుతున్న చర్యలు, పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డీజిపి మాట్లాడుతూ..తెలంగాణ పోలీసుశాఖకు దేశంలోనే మంచి పేరుందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే నేరాల నియంత్రణలోనూ.. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందువరుసలో ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మరణాలు, మాదకద్రవ్యాలు...ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న పెనుసవాళ్లని వీటి నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ), ఈగల్ దేశంలోనే అత్యున్నతంగా పనిచేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ముఠాలు తెలంగాణ నుండి వెళ్లిపోయేలా చేయడంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. "పదేళ్లుగా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది సాధారణ సమస్య కాదని పేర్కొన్నారు. స్వీయ అవగాహనతోనే సైబర్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఇంటి గుమ్మం వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన 'సైబర్ సింబా' కార్యక్రమం జిల్లాలో అమలు చేయడం ద్వారా సైబర్ నేరాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతోందని, రోడ్డు ప్రమాదాల విషయంలో దారుణమైన రికార్డులు నమోదు అవుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది యువత మరణిస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తులు సురక్షితంగా ఇంటికి చేరాలని లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలపై సీరియస్ దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కూడ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంకల్పంతో మార్చి 25 నుండి 31 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా నేర ధోరణులు, నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీకి వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు ఏసీపీ రమణమూర్తి, తిరుపతి రెడ్డి,సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్, సర్వర్, సత్యనారాయణ, ఫణిందర్, సుశీల్ సింగ్, నర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామాజిపేట మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక





**రాయికల్ ప్రతినిధి మార్చి 1 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజిపేట లో మున్నూరుకాపు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా బోలిశెట్టి నారాయణ, ఉపాధ్యక్షులు గా కోల శంకర్, కార్యదర్శి గా దశమందం లక్ష్మన్, సహా కార్యదర్శి గా దశమందం వెంకటరెడ్డి లతో పాటు 5 కార్యవర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మున్నూరు కాపు సంఘ సభ్యులు, స్థానిక నాయకులు అభినందించారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞత సభ



**జమ్మికుంట : మార్చ్ 01, అక్షర రేఖ :** ఆదివారం ఉమ్మడి తెలంగాణ ఉద్యమకారుల సమావేశం కరీంనగర్ అమరవీరుల స్థూపం నుండి ర్యాలీగా బయలుదేరి ఫిలిం భవన్ వరకు జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత సభ ఫిలింభవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు ఏక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిజమాబాద్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి కమిటీ వేయడం జరుగుతుందని ప్రకటించడం శుభ సూచకం అని అన్నారు. అదేవిధంగా హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి 8 వారాల్లో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలని ఆదేశించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడానికి ఈ రోజు సమావేశం నిర్వహించామని అన్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి హుజురాబాద్, వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్ నుండి తరలివచ్చిన తెలంగాణ ఉద్యమకారులు అందరికి కూడా కృతజ్ఞతలు తెలివారు. ఈ కార్యక్రమంలో వంగపెల్లి సర్పంచ్ నకితా రాజు, నీల నాగరాజు, కనివేని సతీష్ కుమార్, నర్ర భూమిరెడ్డి, చంద్రారెడ్డి, రామంచ భారత్, ఎండి రహీం, మాజీ సర్పంచ్ శంకరయ్య, అశోక్, దబిట రాజు, వేణు, మల్లారెడ్డి, పాకాల మల్లారెడ్డి, ఊరడి మల్లారెడ్డ, జిల్లల మల్లారెడ్డి, అబిడి సిపాల్ రెడ్డి, పుల్ల కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ మార్చి 1 వైరా** 13వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు, కృషి చేస్తానని కౌన్సిలర్ ముళ్లపాటు విజయలక్ష్మి సీతారాములు హామీ ఇచ్చారు, మున్సిపాలిటీ మొదటి పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతూ, రాబోయే వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా, చూడాలని వీధిలైట్ల సమస్య పరిష్కారం చేయాలని శానిటేషన్ ప్రతిరోజు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డు సభ్యులు ఏ సమస్య ఉన్నా తనను నేరుగా వచ్చి కలవచ్చని, ఎలాంటి సమస్యనైనా తన వంతు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బ్రాహ్మణపల్లి ఆర్ సిఎం చర్చిలో ఏడో వార్డు కౌన్సిలర్ ఫణితీ సైదులు కి ఘన సన్మానం..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ మార్చి 1 వైరా** వైరా మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు నుండి కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఫణితి సైదులు నీ బ్రాహ్మణపల్లి ఆర్.సి.యం చర్చ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆర్ సి ఎం చర్చ్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో కౌన్సిలర్ ఫణితీ సైదులు నీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.సి.యం చర్చ్ సభ్యులు మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. భవిష్యత్తులో వార్డు అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పనిత సైదులు మాట్లాడుతూ నాకు ప్రజల ఆదరణ ఎంతో ఉంది ప్రజల నమ్మకాన్ని నేను వమ్ము చేయను వార్డులో పలు సమస్యలను మరియు వార్డ్ అభివృద్ధికి నేను కృషి చేస్తానని అందరికీ అండదండగా ఉంటానని భవిష్యత్తులో వాటిని డెవలప్మెంట్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఎం చర్చ్ సంఘ పెద్దలు కుమారి మరియు భాస్కర్, జెస్సికా వాటర్ సర్వీసింగ్ సెంటర్ ప్రోప్రైటర్ ఫణితీ గిరి, ఫణితీ వెంకటేశ్వర్లు, కాసి మల్ల జ్యోతి బస్, కాంద్ర వెంకన్న, సుధాకర్, కాంద్ర శీను, నాగార్జున, భూషణం, దారా ప్రభాకర్, ప్రసాదు, కాంద్ర రవి, కుటుంబరావు, మేకల కిరణ్, మనీ, బీరెల్లి అప్పారావు, కాంతయ్య వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# 15లోపు పట్టాలిస్తాం.. ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం!






**'మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది.. మీకు అండగా నిలుస్తాం'**
**వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి అభయం**
**దళారుల 'దగా'పై ఉక్కుపాదం.. బాధితులకు 'సర్కారు' దన్ను**
**పదేళ్లు కళ్లు మూసుకుని.. ఇప్పుడొచ్చి మొసలి కన్నీరా?**
**ప్రతిపక్షాలపై మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి ధ్వజం**

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 1** ఖమ్మం : అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతి పేదవాడికి ఈ నెల 15వ తేదీలోపు ఇళ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఆదివారం ఖమ్మం ఐడిఒసి వేదికగా జరిగిన బాధితుల ముఖాముఖిలో మంత్రి వారి కష్టాలను స్వయంగా విని చలించిపోయారు. దళారుల నుంచి డబ్బులు వసూలు చేయించి ఇస్తామని హామీ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగుచూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని తాము రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, పేదల రక్తం తాగిన ఆ దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు గట్టి హామీ ఇచ్చారు. చీకటి బతుకుల నుంచి వెలుగు కాలనీల వైపు గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతున్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి... కేవలం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీతో పాటు అంగన్వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని వివరించారు. నియోజకవర్గాల వారిగా బాధితులను గుర్తించి, వారి వారి ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ శవాల మీద చిల్లర ఏరుకోవద్దు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో... బాధితుల సానుభూతి కోసం పాకులాడుతున్న ప్రతిపక్ష నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చుని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. మీ పార్టీ ఏదైనా సరే.. మీరు నిజమైన పేదలైతే ఈ ప్రభుత్వం మీకు ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. అర్హులకే పట్టా.. మార్చి 15 'డెడ్ లైన్' గతంలో లబ్ధి పొందిన వారిని ఏరివేసి, కేవలం నిరుపేదలకే న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15వ తేదీన తానే స్వయంగా వచ్చి అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల ఆర్డర్లు అందజేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. అధికారులే నేరుగా బాధితుల వద్దకు వస్తారని, మరోమారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో హాస్టళ్లపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

**పరీక్షల సమయంలో హాస్టళ్లలో**
**వార్డెన్లు అందుబాటులో ఉండాలి**
**పరీక్షల సమయంలో హాస్టల్**
**విద్యార్థులకు అండగా ఉండాలి**
**టీఎస్ఎస్ఏ నాయకుడు దామాల సత్యం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షర రేఖ న్యూస్ మార్చి 1** పరీక్షల సమయంలో రాష్ట్రంలో వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు వార్డెన్లు అందుబాటులో ఉండి అండగా నిలవాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు దామాల సత్యం కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత వార్డెన్లపై ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులకు సమయానికి మంచి భోజనం, స్నాక్స్ అందించడంతో పాటు ప్రశాంతమైన చదువు వాతావరణం కల్పించాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వార్డెన్లు హాస్టళ్లలో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొన్ని వసతి గృహాల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి నిర్లక్ష్యానికి పాల్పడుతున్న వార్డెన్లపై జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా చదివి మంచి ఫలితాలు సాధించేలా ప్రభుత్వం, సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ నాయకుడు దామాల సత్యం ,బుయ్యన వీరబాబు వరద సాయి ,కోరారు

## ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్..

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చరిత్రలో ఒక మైలురాయి.**
**త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**
**అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ వల్లే**
**పేద వారి సొంతంటి కల నెరవేరుతుంది.**



**జమ్మికుంట, మార్చ్ 01, అక్షర రేఖ :** పేద వారి సొంతంటి కల కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, ఇప్పటికే మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లులు మంజూరు అయ్యాయని. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లు కేటాయించి అర్హులైన అందరికి ఇల్లు కేటాయిస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో కొమ్ము స్వప్న-రమేష్ లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ప్రణవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇంటిని కూడా నిరుపేదలైన వారికి అందజేయలేదని, కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్ల కేటాయింపుకు ముఖ్యమంత్రి,మంత్రుల సహకారంతో మరిన్ని ఎక్కువ ఇల్లులు నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ సదానందం, మాజీ ఎంపీపీ నేరేళ్ల రాజమల్లు గౌడ్, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు సహజం కానీ నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా శ్రీకాంత్ గౌడ్





**జిన్నారం మున్సిపల్ మార్చ్ 1 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ రెండో వార్డ్ అభ్యర్థి బండి శ్రీకాంత్ గౌడ్ రెండు ఓట్ల తేడాతో ఓడిన ప్రజలు నన్ను స్వాగతించి ఇంత మెజార్టీతో నన్ను ఆశీర్వదించిన రెండో వార్డ్ సభ్యులకు నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నేను నైతికంగా గెలిచానని మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలి ఈరోజు శివాలయ కాలనీలో పర్యటించి గెలిచిన ఓడిన మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మీ సమస్యలన్నీ నాకు ప్రచారంలో తెలిపారని నిరుపేదల పాలిట నేనున్నానని మర్చిపోదని శ్రీకాంత్ గౌడ్ అన్నారు ప్రజలందరికీ సంక్షేమ పథకాలు గాని కష్టసుఖాల్లో గాని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆర్నిశలు మీకు తోడు నీడై ఉంటానని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్ పర్యటించి వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలు పరిష్కారం చేసే విధంగా పని చేస్తానని ఆయన అన్నారు

# జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి

**జమ్మికుంట, మార్చి 01, అక్షర రేఖ :** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు, ఓసి ల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో గత నెల 23న దేశ రాజధాని డిల్లీలో జాతీయ స్థాయి భారీ మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చామని ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి తెలిపారు. ధర్నాలో పాల్గొని విజయవంతం చేసి ఆదివారం హన్మకొండకి చేరుకున్న పోలాడి రామారావు, గోపు జైపాల్ రెడ్డి లకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ఓసి ఐకాస నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో కలిసి విలేకరులతో పోలాడి రామారావు , జైపాల్ రెడ్డిలు మాట్లాడుతూ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా పటిష్టంగా సంపూర్ణంగా అమలు చేయాలని, ఈడబ్ల్యూఎస్ కి కేటాయించగా.. మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ అర్హతకు 10 లక్షల రూపాయల వార్షిక ఆదాయ పరిమితిని విధించాలని, రైతు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించే రైతుల భాగస్వామ్యం ఉండే రైతు చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి భారీ మహా ధర్నాలోని డిమాండ్లను అనంతరం కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేరెంతవరకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వాలకు ఆరు నెలల గడువు ఇస్తున్నామని తక్షణమే చేస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు. అంతకు ముందు వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి



నీ పోలాడి రామారావు , గోపు జైపాల్ రెడ్డి లు కలిసి మహాధర్నాలో చేసిన డిమాండ్లను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్, సలహాదారు రావుల నరసింహా రెడ్డి, ఉమ్మడి జిల్లా కమ్మ సంఘం అధ్యక్షుడు రాయపాటి వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు ఆరుట్ల లోకమంతరెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వీధుల్లో చీకట్లు

**మరమ్మతులకు సామగ్రి కరువు**

**కొనుగోలు చేయలేని బల్దియా**



**కరీంనగర్ : :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అనేక ప్రాంతాల్లో వీధులన్నీ రాత్రయితే చీకట్లు కమ్ముకుంటున్నాయి. ముఖ్యంగా విలీన గ్రామాల్లో అయితే, పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. తమ ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు, ప్రజాప్రతినిధులు అనేక మార్లు అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ఈ విభాగంలో సామగ్రి లేకపోవడంతో వీధిదీపాల నిర్వహణ, కొత్త లైట్ల ఏర్పాటు, మరమ్మతులు పూర్తిగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఏడాది కాలానికి పైగా వీధిదీపాల నిర్వహణకు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. నగరపాలక సంస్థ నుంచి అరకొరగా కేటాయిస్తున్న నిధులు వీదిధీపాల విభాగాలను కొనుగోలు చేయటానికి సరిపోవడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. దీంతో ఎక్కడైనా మరమ్మతులు వస్తే వాటిని బాగు చేసే పరిస్థితి కూడా లేకుండా పోయింది. గతేడాది సుమారు రూ.60 లక్షలతో సామగ్రి కొనుగోలు చేసిన అది ఏ మూలకూ సరిపోలేదన్న విమర్శలు వస్తున్నాయి.

**సామగ్రి లేదు.... మరమ్మతులు కరువు**

నగరంలో సుమారు 2 వేలకు పైగా వీధిదీపాలకు మరమ్మతులు చేయాల్సి ఉంది. అయితే, వీటికి సంబంధించి విడిభాగాలు అందుబాటులో లేవని తెలుస్తోంది. అలాగే, విస్తరిస్తున్న కాలనీల్లోనూ కొత్తగా వేస్తున్న పోల్స్‌కు వీధిదీపాలు ఏర్పాటు చేసే పరిస్థితి లేకుండా పోయింది. నగరంలోని కాపువాడ, అశోక్‌నగర్, భగత్‌నగర్, రాంచంద్రపూర్‌కాలనీ, భాగ్యనగర్, తదితర ప్రాంతాల్లో అనేక వీధుల్లో వీధిదీపాలకు మరమ్మతులు లేకపోవడంతో రాత్రయితే వీధులు చీకటిమయమవుతున్నాయి. మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించినా సామగ్రి లేకపోవడంతో చేయడం లేదని కార్పొరేటర్లే చెబుతుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో నూతన పాలకవర్గం వీధిదీపాల విషయంలో దృష్టి సారించాల్సినా అవసరం ఉంది.

**ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

కొత్తపల్లి/ కలెక్టరేట్, ఫిబ్రవరి 28 : హైదరాబాద్ బోయినపల్లిలోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో 5వ తరగతి ప్రవేశాల కోసం అర్హత గల గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతోపాటు పలు తరగతులలో ఖాళీగా ఉన్న 21 సీట్లను సైతం భర్తీ చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.. విద్యార్థులు ఈనెల 12లోగా తమ దరఖాస్తులను కరీంనగర్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని, ఇతర వివరాలకు 8686451313 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

**సేల్స్ అసిస్టెంట్, రిటైల్ నైపుణ్యాల్లో శిక్షణ**

తిమ్మాపూర్, ఫిబ్రవరి 28: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల మహిళా ప్రాంగణంలో రిటైల్, సెల్స్ అసిస్టెంట్ నైపుణ్యాలపై ఉమ్మడి జిల్లా మహిళా యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాంగణం మేనేజర్ సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ కౌశల్య యోజన పథకం కింద గ్రామీణ యువతకు రిటైల్ రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఈ శిక్షణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. పదో తరగతి చదివి, 18 నుంచి 35 ఏండ్ల వయసున్న వా రు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఎల్ఎండీ కాలనీలోని ప్రాంగణంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7660022511 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

# ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు




**గట్టుప్పల్ :** గట్టుప్పల్ తాసీల్దార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది. కాసులకు కకుర్తి పడి.. చేతులు తడిపితే చాలు.. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టుగా భూములను సృష్టించి అధికారులే విక్రయిస్తున్నారు. పైరవి కారులకు వంత పాడుతూ, ధనార్జనే ధ్యేయంగా దళారుల అవతారం ఎత్తుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రెవెన్యూ చట్టంలోని లొసుగులను అవకాశంగా తీసుకొని జేబులు నింపుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులకు వంత పాడుతూ... తమకు ఎవరూ అడ్డు లేరనే ధోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భూములకు రక్షణ కల్పించాల్సిన తాసీల్దారే అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతూ అక్రమారులకు కొమ్ముకాస్తూ అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేయడంతో అనుమానాలు వస్తున్నాయి.

**మిగులు భూమి లేకున్నా పట్టాలు జారీ..**

తేరట్ పల్లిలో సర్వే నం. 444లో 7 ఎకరాల 7 గుంటల భూమికి గాను అదనంగా మరో ఇద్దరు పట్టాదారులను చేర్చి 7 ఎకరాల 27 గుంటలకు విస్తీర్ణం పెంచారు. ఉండాల్సిన భూమి కన్నా 20 గుంటల భూమి ఎలా వచ్చిందో ఆ దేవునికే ఎరుక.

**పట్టా ఓచోట.. కబ్జా మరోచోట..**

మండల కేంద్రంలో సర్వే నంబర్ 2లో పాత రికార్డుల ఆధారంగా పహాణీలను సైతం పకనపెట్టి పొంతన లేని కాగితాలతో అధికార పార్టీ అండ దండతో ఓ వ్యక్తికి స్థానిక తాసీల్దార్ రిజిస్ట్రేషన్ చేశారు. నిబంధనలకు పాతరేసి వసూళ్లకు పాల్పడి మరీ ఈ పనిచేస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. దానికి తోడు పట్టా ఓచోట, కబ్జా ఓచోట ఉన్నా అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అండతో లక్షల్లో విలువచేసే భూమిని కబ్జా చేసినట్లు తెలిసింది. గతంలో ఈ కార్యాలయంలో కొన్ని రోజుల పాటు పనిచేసిన ఓ ప్రైవేట్ వ్యక్తికి కూడా సర్వేనెంబర్ 2లో కొంత భూమి రిజిస్ట్రేషన్ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. నూతన పట్టాదారులకు దాదాపుగా 6 గుంటలకు పైచిలుకు ఉన్న వాటిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేసే తాసీల్దార్, 6 గుంటలకు తకువ ఉన్న ఆ ప్రైవేట్ వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయడంతో పెద్ద మొత్తంలోనే వసూలు చేసినట్లు తెలుస్తున్నది. సర్వేనంబర్ 2లోని అక్రమ పట్టా విషయంలోనే కాకుండా, ప్రొసీడింగ్స్ వంటి మరో కొన్ని పత్రాల తయారీ విషయంలో కూడా పక మండలం నుంచి సంబంధిత పత్రాలు సృష్టించినట్లు తెలుస్తున్నది. ఈ వ్యవహారంలో ఓ ప్రైవేటు వ్యక్తి కీలకపాత్ర పోషించినట్లు తెలిసింది.

**ప్రైవేటు వ్యక్తులదే హవా..**

తాసీల్దార్ కార్యాలయంలో ఏ పని జరగాలన్న ప్రైవేటు వ్యక్తులకు ఎంతో కొంత ముట్టచెబితే కానీ కాగితాలు కదలని పరిస్థితి నెలకొంది. దరఖాస్తు దారు నుంచి వచ్చే ప్రతి పైసా పై అధికారులకు చేరుతున్నట్లు, ఆ ప్రైవేటు వ్యక్తులు దరఖాస్తుదారులకు చెబుతున్నట్లు సమాచారం. కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా చలామణి అవుతున్న ఓ ప్రైవేట్ వ్యకి,త స్థానిక డీలర్ సహాయంతో ఇటీవల నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా ఒకో నూతన దరఖాస్తుదారు నుంచి రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు వసూలు చేసి, విచారణకు సంబంధించి, పై నుంచి కింది స్థాయి అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరో వింత ఏంటంటే నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుని వద్దకు సంబంధిత అధికారులు విచారణకు వెళితే, దరఖాస్తు దారుడు.. అప్పటికే తనకు కార్డు మంజూరైందని, ఇంకా విచారణ దేనికంటూ ఆ అధికారిని ప్రశ్నించినట్లు తెలిసింది.

## హైదరాబాద్‌లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన భద్రాచల రామదాసు జయంతి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 1** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆత్మ కళలు, సంస్కృతి అని పేర్కొంటూ కళాకారులు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ గర్వించదగ్గ వాగ్గేయకారుడు భద్రాచల రామదాసు తెలుగు భక్తి సాహిత్యానికి చిరస్మరణీయ సేవలందించారని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత కళాకారులకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను సంగీత నాటక అకాడమీ ద్వారా కళారూపాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం సహా రాష్ట్రంలోని పురాతన దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, సంస్కృతిని సమన్వయం చేస్తూ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సంగీత నాటక అకాడమీని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కళలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే శక్తిగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

## 1989వ బ్యాచ్ రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ మార్చి 1** ఆదివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో నందు 1989వ బ్యాచ్ రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం జరిగినది. 47సంవత్సరాల తరువాత బ్యాచ్ మేట్స్ కలుసుకొని తమ కష్టసుఖాల గురించి చర్చించుకుని, ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకున్న సందర్భంగా ఆత్మీయతతో పలకరించుకొని పులకరించి పోయినారు. వారి బ్యాచ్ లో ఒకరైన దివంగత రిటైర్డ్ ఎస్ ఐ కురుచేటి సత్యనారాయణ ఆత్మ శాంతించాలని ఘనంగా అంజలి ఘటించి 2నిమిషాలు మౌనం పాటించి ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని నిశ్చయించుకున్నారు. ఈ కార్యాక్రము లో రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం ప్రసిడెంట్ రాధాకృష్ణమూర్తి మరియు విశ్రాంతి ఎస్సైలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, చంద్రశేఖర్, లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, రంగారావు, ఎన్ వి కెప్రసాద్ , సుబ్బారావు, చక్రధర్, సుబ్బయ్య ,కేశవరరావు, రామారావు, శంతన్, పుల్లయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, వేణు, వెంకటరెడ్డి, పూర్ణ, సంజీవరెడ్డి, రామారావు, తదితరులు పాల్గొన్నారు

## కేతినేని సుధీప్ వివాహ పత్రికను మాజీ మంత్రి కేటీఆర్ కు అందజేసిన..

తల్లాడ మండల యువజన నాయకుడు కేతినేని సందీప్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ తల్లాడ మార్చి 1** కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అంజనాపురం పంచాయతీ ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు సైదేస్వరి దంపతుల కుమారుడు కేతినేని సుధీప్ భవ్య వివాహం పత్రికను బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కేతినేని చలపతిరావు చిన్న కుమారుడు కేతినేని సందీప్ మర్యాదపూర్వకంగా కలిసి తమ అన్న శ్రీ కేతినేని సుదీప్ వివాహానికి రావాలని శుభలేఖ అందజేసి ఆహ్వానించారు. సందర్భంగా వివాహానికి విచ్చేసి నూతన దంపతులనుఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతింటికి చేరిన మాజీ మావోయిస్టు నేత మల్లోజుల

**పెద్దపల్లిలోని కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపిన కోటేశ్వర్‌రావు**

**పెద్దపల్లి :** మావోయిస్టు పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన ఇంటికి ఆదివారం చేరుకున్నారు. 44 ఏళ్ల పాటు సాయుధ పోరాటం జీవితం గడిపిన మల్లోజుల ఇటీవల తన భార్య తారతో కలిసి మహారాష్ట్ర సీఎం ముందు ఆయుధాలు అప్పగించి లొంగిపోయిన విషయం తెలిసిందే. అయితే అప్పటి నుంచి మల్లోజులకు మహారాష్ట్ర ప్రభుత్వం పోలీసు భద్రత కల్పిస్తున్నది. మల్లోజుల సోదరుడు మల్లోజుల అంజన్న ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అన్నను పరామర్శించేందుకు మల్లోజుల పెద్దపల్లికి వచ్చారు. చాలా కాలం తర్వాత పెద్దపల్లికి వచ్చిన మల్లోజులను కలిసేందుకు పెద్ద సంఖ్యలో బంధువులు, స్నేహితులు



## బుచ్చిబాబుని రామ్ చరణ్ అస్సలు వదలట్లేదు

మెగాహీరో రామ్ చరణ్ లేటెస్ట్ సినిమా 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకుడు. లెక్క ప్రకారం మార్చి 27న పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అని ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండేసరికి వాయిదా వేశారు. ఏప్రిల్ 30న థియేటర్లలో తమ మూవీ విడుదల కానుందని కొన్నిరోజుల క్రితం పోస్టర్ వదిలారు. తాజాగా ఓ వైపు చివరి దశ చిత్రీకరణ జరుగుతోంది. మరోవైపు డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు. తాజాగా ఆ వీడియోని చరణ్.. తన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

'ఏమది' అనే డైలాగ్ చెబుతున్న వీడియోని పోస్ చేసిన చరణ్.. ఇందులో దర్శకుడు బుచ్చిబాబుని కూడా ఓ రేంజులో ఆటాడుకున్నట్లు కనిపించాడు. 'చికిరి చికిరి పాటలో మోహిత్ చౌహన్ వాయిస్‌కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే ఆయనే పాడాడా అని డౌట్ వచ్చిందయ్యా. నా డబ్బింగ్‌లో అలా యాక్ట్ చేయకు' అని చరణ్ తెగ ఏడిపించేశాడు. ఈ వీడియో ఫన్నీగా అనిపిస్తూ అభిమానుల్ని ఎంటర్‌టైన్ చేస్తోంది. 'పెద్ది' నుంచి వచ్చిన తొలి పాట 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. సోమవారం(మార్చి 02) ఈ మూవీ నుంచి రెండో సాంగ్ రిలీజ్ కానుంది. ఇకపోతే స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో తీసిన ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్ర చేశారు. జగపతిబాబు, దివ్యేందు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.

## పెళ్లిపై స్పందించిన త్రిష.. నచ్చిన వ్యక్తి దొరికినప్పుడేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు.ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఆమె అభిప్రాయాలకు కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు వివిధ కోణాల్లో స్పందిస్తున్నారు. అయితే పెళ్లి విషయంలో సమాజపు ఒత్తిడికి లోనుకాకుండా, తన నిర్ణయాన్ని తాను తీసుకోవాలనే సందేశాన్ని త్రిష స్పష్టంగా ఇచ్చారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే, త్రిష ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకుపోతూనే, వ్యక్తిగత జీవితం విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారని చెప్పాలి. కాగా, ఈ మధ్య విజయ్ డైవర్స్ ఇష్యూలో త్రిష పేరు బయటకు రావడం హాట్ టాపిక్ అయిన విషయం విదితమే.





## అల్లు అర్జున్ అలా చెప్పేసరికి ఎగిరి గంతేశాను

సాధారణంగా యాంకర్స్, సీరియల్ నటులు.. సినిమాల్లో ఛాన్సులు దక్కించుకునేందుకు చాలానే కష్టపడుతుంటారు. వీళ్లలో కొందరికి అప్పుడప్పుడు ఊహించని అవకాశాలు దక్కుతూ ఉంటాయి. అలాంటి వాళ్లలో హరితేజ ఒకరు. 20కి పైగా సీరియల్స్‌లో నటించిన యాంకర్‌గానూ పలు ఈవెంట్స్ హోస్టింగ్ చేసింది. బిగ్‌బాస్ తొలి సీజన్‌లో పాల్గొని ఫినాలే వరకు వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత వరసగా పలు తెలుగు సినిమాల్లో సహాయ పాత్రల్లో కనిపించింది. కొన్నిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈమె.. అల్లు అర్జున్ మూవీలో ఛాన్స్ రావడంతో తను ఎలాంటి సాహసం చేశానో బయటపెట్టింది. 'అల్లు అర్జున్ పక్కన స్లిమ్, ఫెర్ఫెక్ట్‌గా కనిపించాలని పెద్ద నిర్ణయం తీసుకున్నాను. 'డీజే'(దువ్వాడ జగన్నాథం)లో అవకాశం వచ్చిన తర్వాత స్లిమ్‌గా కనిపించాలని వరసగా 15 రోజులు ఆహారం తినడం మానేశాను. కేవలం లిక్విడ్ డైటే తీసుకున్నాను. దాంతో కొంత సన్నబడి సినిమాలో బాగానే కనిపించాను. షూటింగ్ రేపు ఉందనగా ముందురోజు ఉత్సాహంతో నిద్ర కూడా పట్టలేదు. ఇక సెట్‌లో జరిగిన సంఘటన అయితే జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం. సెట్‌కి వెళ్లగానే అల్లు అర్జున్,నా దగ్గరకు వచ్చి 'బిగ్‌బాస్'లో నీ ఫెర్ఫార్మెన్స్ చూశాను. నీ వర్క్ చాలా నచ్చింది' అని అన్నారు. ఆ మాట వినగానే ఎగిరి గంతేశాను' అని హరితేజ.. బన్నీతో పనిచేసిన అనుభవం గురించి చెప్పుకొచ్చింది. బిగ్‌బాస్ షో నుంచి బయటకొచ్చిన తర్వాత అఆ, రాజా ది గ్రేట్ తదితర సినిమాల్లో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు హరితేజ చేసింది. తర్వాత పెళ్లి చేసుకుంది. కొన్నాళ్ల క్రితమే కూతురు పుట్టడంతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. బిగ్‌బాస్ 8వ సీజన్?లో వైల్డ్ కార్ట్ ఎంట్రీగా మళ్లీ వచ్చింది గానీ పెద్దగా మెప్పించకలేకపోయింది. ఏదేమైనా బన్నీ గురించి చెప్పి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఒక్కటి తప్పితే మిగతా వాటి పరిస్థితి సేమ్





సాధారణంగా ఫిబ్రవరి నెలలో టాలీవుడ్ పెద్ద సినిమాలేం రిలీజ్ పెట్టుకోవు. ఎందుకంటే అంతకు కొన్నిరోజుల ముందే సంక్రాంతి ఉంటుంది. ఆ టైంలో స్టార్ హీరో తమ మూవీస్ విడుదల చేసి ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంటారు. దీంతో ఫిబ్రవరిలో దాదాపుగా మిడ్ రేంజ్ లేదా చిన్న చిత్రాలే విడుదల అవుతుంటాయి. ఈసారి కూడా అలానే వచ్చాయి కానీ ఓ సెంటిమెంట్ బ్రేక్ అయింది. ఇంతకీ ఏంటి విషయం? ఫిబ్రవరి తొలివారంలో చిన్న సినిమాలు చాలానే వచ్చాయి. వాటిలో కాస్తోకూస్తో చెప్పుకదగ్గది అంటే గుణశేఖర్ తీసిన 'యుఫోరియా'నే. చాన్నాళ్ల తర్వాత తన స్టైల్ మార్చి, ట్రెండీ యూత్ సబ్జెక్ట్‌తో మూవీ తీసినప్పటికీ ఫ్లాప్ అయింది. కమ్ బ్యాక్ ఇద్దామనుకున్నా సీనియర్ దర్శకుడికి నిరాశే ఎదురైంది. ఇవి కాకుండా విత్ లవ్, బరాబర్ ప్రేమిస్తా, ఆపరేషన్ పద్మ, బ్లడ్ రోజెస్, లగ్గం టైమ్, ఎర్రచీర తదితర మూవీస్ రిలీజయ్యాయి కానీ ఇవన్నీ కూడా డిజాస్టర్స్ అయ్యాయి. రెండోవారం విశ్వక్ సేన్-అనుదీప్ కాంబోలో 'ఫంకీ', సంతోష్ శోభన్ 'కపుల్ ఫ్రెండ్లీ' రిలీజ్ కాగా.. వీటిలో హిట్ అవుతుందనుకున్న ఫంకీ ఘోరమైన డిజాస్టర్ అయింది. ఏ మాత్రం అంచనాల్లేని 'కపుల్ ఫ్రెండ్లీ' సక్సెస్ అందుకుంది. హిట్ అనిపించుకుని ఊహించిన దానికంటే కాస్త ఎక్కువగాగనే కలెక్షన్స్ సొంతం చేసుకుంది. సీనియర్ నటుడు అర్జున్ దర్శకుడిగా మారి, కూతురినే హీరోయిన్‌గా పెట్టి తీసిన 'సీతా పయనం' కూడా ఫ్లాప్ అయింది. వీటితో పాటు అమరావతికి ఆహ్వానం, స్కై, నిలవే కూడా ఏ మాత్రం నిలబడలేకపోయాయి. మూడోవారంలో సుహాస్ 'హే బలవంత్', నవాబ్ కేఫ్ మూవీస్ వచ్చాయి. వీటిలో సుహాస్ సినిమా బాగుందని అన్నారు గానీ జనాలు ఎందుకో దీన్ని లైట్ తీసుకున్నారు. ఇక నవాబ్ కేఫ్ అయితే తొలిరోజుకే ఫ్లాప్ టాక్ ముద్ర వేయించుకుంది. చివరి వారం శ్రీ విష్ణు హీరోగా నటించిన 'విష్ణు విన్యాసం' అనే కామెడీ మూవీ రిలీజైంది. సోలో విడుదల కావడంతో ఏమైనా కలిసొస్తుందేమో అనుకున్నారు. ఇందులో కామెడీ ఏ మాత్రం నవ్వేలా లేకపోవడంతో జనాలు దీన్ని కూడా రిజెక్ట్ చేసినట్లే కనిపిస్తున్నారు. రేపటికల్లా దీని అసలు రిజల్ట్ ఏంటనేది తేలుతుంది. ఓవరాల్‌గా ఫిబ్రవరి నెలలో 20 సినిమాలు, థియేటర్లలోకి వస్తే ఒక్క 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రమే ఆకట్టుకుంది. కానీ ఇది మరీ అంత సూపర్ హిట్ అయితే కాలేకపోయింది. గత కొన్నాళ్ల నుంచి తీసుకుంటే 2020లో భీష్మ, 2021లో ఉప్పెన, 2022లో డీజే టిల్లు, 2023లో సర్, 2024లో ఊరిపేరు భైరవకోన, 2025లో తండేల్.. సక్సెస్ కావడంతో పాటు మంచి వసూళ్లు కూడా అందుకున్నాయి. ఈసారి మాత్రం అలాంటి మ్యాజిక్ ఏ సినిమా విషయంలోనూ జరగలేదు. తద్వారా కొన్నేళ్ల పాటు సాగిన సెంటిమెంట్ బ్రేక్ అయింది!

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com